డివిజన్ పరిధిలో ఎస్.సి/ఎస్.టి.కేసులను తోరలో పరిష్కరించాలి.సబ్-కలెక్టర్-మహేష్ కుమార్.

. .రాజమహేంద్రవరం,జనవరి-31:షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగల కు సంబంధించిన న కేసులను కాలపరిమితి ముగియక ముందే పరిష్కరమార్గమ చూడాలని రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయం నందు ఎస్.సి/ఎస్.టి.సబ్ డివిజనల్ విజల్లెన్స్ మరియు మోనోటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్ లో గాని తహసీల్దార్ కార్యాలయంలో గాని పెండింగ్ కేసులను సాధ్యమైనంత తోరలో పరిష్కరించలని అన్నారు.సంబంధిత కేసులకు పరిహారం చెల్లించ వలసి ఉన్న యెడల వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజనలో పోలీస్ స్టేషన్,తహసీల్దార్ కార్యాలయాల వారిగా ఎఫ్.ఐ.ఆర్,ఛార్జ్ షీట్,కులధృవీకరణ వాటిపై సబ్-కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బద్దె జార్జ్ ఆంటోనీ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో ఎస్.సి/ఎస్.టి.స్టడీ సర్కిల్ లేదని చాలా కాలం నుండి ఏర్పాటు చేయంచాలని కోరుతున్నామని స్థలం ఉందని స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు.సప్లైల్యాండ్ ఫండ్స్ ఉన్నాయని వాటిని ఖర్చు చేయంచాలని తెలిపారు.ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా బ్యాంక్ల నుండి మంజూరీ అయ్యే రుణాలు వీరికి అందటం లేదని బ్యాంకు అధికారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు.డివిజనలో రెవెన్యూ శాఖ నుండి చాలా పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని అన్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి.అశోక్ కుమార్,డి.ఎస్.పి.లు ఎమ్.వి.సంతోష్,ఏ.టి.వి.రవి కుమార్,మునిసిపల్ అదనపు కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ,ఎమ్.వి.రామారావు,డివిజనల్ పంచాయతీ అధికారి జె.సత్యనారాయణ,సాంఘీకసంక్షేమ శాఖ అధికారి కె.వీరభద్రరావు,ఏ.ఓ.దేవి,జి.బాపిరాజు,డివిజన్ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.